కౌంటింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

• రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

గద్వాల, మే 28 : జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ఇతర రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో వీసీ నిర్వహించారు. ఈ వీసీలో జిల్లా నుంచి కలెక్టర్ సంతోష్ , అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ కౌంటింగ్ సజావుగా నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. గుర్తింపు కార్డులు ఉన్నవారు మాత్రమే కౌంటింగ్ కేంద్రాలకు అనుమతించాలన్నారు. రౌండ్లవారీగా కౌంటింగ్ కట్టు దిట్టంగా పూర్తి చేయాలని, ప్రతి రౌండ్ ముగిసిన తర్వాత సంబంధిత టేబుల్ కౌంటింగ్ వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్లు కౌంటింగ్ హాల్‌లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకెళ్లరాదని చెప్పారు. ప్రతి కౌంటింగ్ కేంద్రం వద్ద ఫలితాలు ప్రకటించేందుకు ప్రత్యేకంగా మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రతి రౌండ్ ఫలితాలు ప్రకటించేందుకు ఒక జిల్లా సీనియర్ అధికారిని మీడియా సెంటర్‌లో ఇన్‌చార్జిగా నియమించాలన్నారు. ఫలితాల ప్రకటన అనంతరం ఈవీఎంలను గోదాం కు తరలించేందుకు అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలన్నారు. వీసీలో ఆర్డీవో రామచందర్ పాల్గొన్నారు.

కౌంటింగ్‌లో ఎలాంటి తప్పులు దొర్లొద్దు

లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణలో ఎలాంటి తప్పులు దొర్లకుండా కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు జాగ్రత్తగా పని చేయాలని అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో కౌంటింగ్ రోజు చేపట్టే విధి విధానాలపై సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కౌంటింగ్ సిబ్బంది సకాలంలో చేరుకునేందుకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ రోజు ఉదయం 8గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు,8:30 గంటలకు ఈవీఎంల కౌంటింగ్ ప్రారంభం చేయాలన్నారు. ప్రతి రౌండ్‌కు సంబంధించి రిజల్ట్ రిజల్ట్‌సీట్‌లో రాసి ఇవ్వాలన్నారు. గద్వాల సెగ్మెంట్ పరిధిలో 16టేబుల్స్, అలంపూర్ సెగ్మెంట్ పరిధిలో 14టేబుల్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఆయా అభ్యర్థులు ఏజెంట్ల సమక్షంలో కంట్రోల్ యూనిట్ స్విచ్ ఆన్‌చేసి కంట్రోల్ యూనిట్‌లో నమోదైన ఓట్లు ఏజెంట్లకు తెలియజేయాలన్నారు. సమావేశంలో ఆర్డీవో రామచందర్, డీఆర్డీవో నర్సింగరావు, ట్రైనర్ తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

శిక్షణకు హాజరైన అధికారులు

బాధిత కుటుంబానికి మంత్రి పరామర్శ

మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చుతున్నమ ంత్రిజూ పల్లి కృష్ణారావు

పాన్‌గల్, మే 28 : మండలంలోని మల్లాయిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీసర్పంచ్ జయకళ భర్త సీహెచ్.రామస్వామి(48) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గ్రామానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈసందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ రామస్వామి ఎన్నో ఏండ్లు బడుగు, బలహీన వర్గాల తరపున పోరాడారని, గత ఐదేండ్లుగా సర్పంచ్ జయకళకు చేదోడువాడోదుగా ఉంటూ ప్రజలకు సేవలందించారని తెలిపారు. వారి వెంట మాజీ జెడ్పీటీసీ రవి, మాజీ ఎంపీపీ వెంకటేశ్‌నాయుడు, నాయకులు గోవర్ధన్‌సాగర్, పుల్లారావు, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలయాలను దర్శించుకున్న ప్రముఖులు

జోగుళాంబ ఆలయంలో రైల్వే అధికారులు

అలంపూర్, మే 28: దక్షిణ కాశీగా పేరుగాంచిన అలంపూర్ జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను మంగళవారం పలువురు ప్రముఖులు వేర్వేరు సందర్భాల్లో దర్శించుకున్నారు. వారికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఉభయ ఆలయాల్లో అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాన్ని దర్శించుకున్న వారిలో అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులు, సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ద్వివేది, నాగమల్లేశ్వర్‌రావు, స్వామి, లీలాపావని, కేశవ్ తదితరులు ఉన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎస్పీ

పార్థీవ దేహానికిని వాళులర్పిస్తున్న ఎస్పీ రక్షితా మూర్తి

వనపర్తి టౌన్, మే 28 : వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కె.ఆనంద్ గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎస్పీ రక్షితా మూర్తి మంగళవారం పాతబజార్‌లోని మృతుడి ఇంటికెళ్లి పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంత్యక్రియల కోసం రూ.20వేల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. కానిస్టేబుల్ సతీమణి రత్నమాలను ఓదార్చి అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటేశ్వర్‌రావు, కృష్ణ కిశోర్, ఎస్సై అప్పలనాయుడు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటయ్య ఉన్నారు.

భూసేకరణపై అవార్డ్ ఎంక్వైయిరీ

రైతులతో మాట్లాడుతున్నఅద నపుకలె క్టర్‌వెం కటేశ్వర్లు

గట్టు, మే 28 : అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు స్థానిక రెవెన్యూ కార్యాలయాన్ని మంగళవారం సందర్శించి భారత్‌మాల భూసేకరణపై అవార్డ్ ఎంక్వైయిరీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాయాపురం, గట్టు, గొర్లఖాన్‌దొడ్డి రైతులు హాజరై తమ భూములకు సంబంధించిన రికార్డులను అదనపు కలెక్టర్‌కు చూపించారు. రైతుల నుంచి పూర్తి సమాచారాన్ని ఆయన రాబట్టారు. కార్యక్రమంలో తాసీల్దార్ సరితారాణి, డిప్యూటీ తాసీల్దార్ సీహెచ్ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ గాజుల తిరుమలేశ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విత్తనాల కొనుగోలుపై తొందరపాటు వద్దు

వనపర్తి, మే 28 : వానకాలం సాగు కోసం రైతులు విత్తనాలు కొనే ముందు అన్ని అంశాలపై అవగాహన కల్గిండాలని ఏవో కురుమయ్య సూచించారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన విత్తనాల కొనుగోలుపై రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. విత్తన కొనుగోలులో విత్తన రకం, లాట్ నెంబర్ మొదలగు విషయాలను సరి చూసుకోవాలని సూచించారు. అదేవిధంగా రైతులు వరి కొయ్యలను కాల్చకుండా భూమిలోనే కలియదున్నడంతో భూమి సారం పెరుగుతుందన్నారు. తద్వారా దిగుబడులు పెరుగుతాయన్నారు.

మదనాపురం మండలంలో..

మదనాపురం, మే 28 : వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని ఏవో షేక్ మున్నా అన్నారు. మంగళవారం మండలంలోని అజ్జకొల్లు, రామన్‌పాడు, దుప్పల్లి శంకరమ్మపేట గ్రామాల్లో రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈవోలు అనిత, స్పందన, రైతులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, BRUNGI RATNAMALA, R/o: H.No. 22-40, Hanuman nagar, Kalwakurthy (M), Nagarkurnool (D), Hereby changed my name as MAMILLAPALLY RATNAMALA vide affidavite date: 25-05-2024.
NT-MBNR

WANTED
★ అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

కొత్తకోట, మే 28: ఉరేసుకొని మహిళ ఆత్మహత్య పాల్పడిన ఘటన మండలంలోని అమడబాకుల గ్రామ శివారులోని పులిగుట్ట వద్ద మంగళవారం చోటుచేసుకున్నది. ఎస్సై మంజునాథ్‌రెడ్డి కథనం ప్రకారం వడ్డెవాటకు చెందిన అంజలి (36)కి రాయినిపేటకు చెందిన ఓ వ్యక్తితో కొన్నేండ్ల కిందట పెండ్లి అయ్యింది. పదేండ్ల కిందటే భర్త ఆమెను వదిలివేయడంతో తల్లి తిరుపతమ్మతో కలిసి కొత్తకోటలో ఉంటుంది. సోమవారం ఆ మహిళ ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లింది. అంజలి గుట్టపై ఓ చెట్టుకు ఉరేసుకోగా కట్టెల కోసం వెళ్లిన చిన్నారులకు కనిపించడంతో గ్రామస్తులకు విషయం చెప్పడంతో పోలీసులకు సమాచారమిచ్చారు. మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ఏరియా దవాఖానకు తరలించారు. మృతురాలికి కుమార్తె ఉన్నట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సుంకులమ్మ ఆలయంలో చోరీ

ఉండవెల్లి, మే 28: మండలంలోని సుంకులమ్మ ఆలయంలో గుర్తుతెలియని దుండగులు చోరీ చేసిన ఘటన మంగళవారం చోటుచేసుకున్నది. హెడ్‌కానిస్టేబుల్ ప్రసాద్ కథనం ప్రకారం.. మండలంలోని బొంకూరులోని సుంకులమ్మ ఆలయంలోని హుండీని గుర్తుతెలియని వ్యక్తి పగలగొట్టి అందులో ఉన్న రూ.5వేల నగదు చోరీ చేసినట్లు సీసీటీవీ పుటేజ్‌లను పరిశీలించగా ఒక వ్యక్తి తలకు ముసుగు ధరించి హుండీ పగలగొట్టినట్లు రికార్డు అయి ఉన్నది. క్లూస్ టీమ్ ద్వారా ఆధారాలు సేకరించినట్లు తెలిపారు. ఆలయ పూజారి మహేశ్వరమ్మ ఫిర్యాదు మేరకు ఏఎస్సై సుబ్బారెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఖిల్లాఘణపురం, మే 28 : మండలంలోని ఆగారం గ్రామానికి చెందిన మహ్మద్ సిరాజ్ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేసి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలని సింగిల్‌విండో డైరెక్టర్, యువ నేత సాయిచరణ్‌రెడ్డికి ఆదేశించారు. మంగళవారం కాంగ్రెస్ గ్రామ మాజీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డితో కలిసి వారు మృతుడి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే పంపిన రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

శ్మశానవాటికకు విద్యుత్, నీటివసతి

గోపాల్‌పేట, మే 28 : మండలకేంద్రంలోని ఎస్సీ శ్మశాన వాటికకు మంగళవారం గ్రామానికి చెందిన కర్రోళ్ల స్వప్నా భాస్కర్ తమ సొంత ఖర్చుతో విద్యుత్, నీటి వసతి కలిపించారు. శ్మశాన వాటికకు విద్యుత్ సౌకర్యం కోసం స్తంభాలు పాతించి వైరు లాగారు. అదే విధంగా నీటి వసతి కోసం బోరు వేయించారు. కార్యక్రమంలో గ్రామస్తులు బాలస్వామి, వెంకటేశ్, వెంకటయ్య ఉన్నారు.

రాష్ట్ర అవతరణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

• కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

మాట్లాడుతున్నకలె క్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి, మే 28 : జూన్ 2 తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సన్నద్ధతపై అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తెలంగాణ అవతరణ దినత్సోవ దశాబ్ది వేడుకల్లో భాగంగా కలెక్టరేట్ సముదాయంలో జూన్ 2 వతేదీన ఉదయం 9గంటలకు జాతీయ పతాకావిష్కరణ ఉంటుందని, ఈ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్నిరకాల ఏర్పాట్లు చేయాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా ఉదయం 9:30 గంటలోగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, ఎం.నగేశ్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

అమ్మ- ఆదర్శ బడుల్లో పనులను పూర్తిచేయాలి

• అదనపు కలెక్టర్ సంచిత్ సంగ్వార్

పెద్దమండడి, మే 28 : మండలంలోని ఆయా గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పాఠశాలల పునర్ ప్రారంభం కల్లా పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ సంచిత్ సంగ్వార్ అన్నారు. మండల కేంద్రంలోని మనిగిల్ల గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యూనిఫామ్ స్టిచ్చింగ్ పనులు, పాఠశాలలో కొనసాగుతున్న పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. అదేవిధంగా మండలంలోని చిలకటోనిపల్లి, వెల్టూర్ జెడ్పీహెచ్‌ఎస్, పీఎస్ పాఠశాలలు, గట్లఖానాపూర్ ఎంపీహెచ్‌ఎస్, చిలకటోనిపల్లి తండా పీఎస్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ మొదటి వారంలోగా యూనిఫామ్ విద్యార్థులకు అందజేయాలని మహిళా సమాఖ్య సభ్యులను ఆయన ఆదేశించారు. కుట్టు నాణ్యతగా ఉండాలని, మండలంలోని మూడు గ్రామాల్లో పెద్దమండడి, మనిగిల్ల, పామిరెడ్డిపల్లి గ్రామాల్లో మహిళా సంఘాల ద్వారా విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పని కొనసాగుతుందన్నారు. ప్రస్తుతం ఇప్పటి వరకు 2,670 మంది విద్యార్థులకు యూనిఫామ్‌లు సిద్ధమయ్యాయని అన్నారు. జూన్ మొదటి వారంలోగా స్టిచ్చింగ్ పూర్తిచేసి పాఠశాలలకు అందించాలని సూచించారు. అదేవిధంగా ఆదర్శ పాఠశాలలో సివిల్ వర్క్స్, కరెంట్, డ్రింకింగ్ వాటర్, టాయిలెట్స్ తదితర వసతులకు సంబంధించి జరుగుతున్న పనులను పరిశీలించారు. ఆయనతో పాటు ఎంపీడీవో వీఎస్ సద్గుణ, బీఏపీఎం నాగమణి, ఏఈ శ్రీ రాజేశ్, హెచ్ఎంలు పాల్గొన్నారు.

పనులనుప రిశీలిస్తున్నఅద నపుకలె క్టర్ సంచిత్ సంగ్వార్

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

పాన్‌గల్, మే 28: బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండి అకాల మరణం పొందిన కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండగా నిలుస్తుందని ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, రైతుబంధు సమితి మాజీ మండల కోఆర్డినేటర్ వెంకటయ్యానాయుడు అన్నారు. నాలుగు నెలల కిందట మండలంలోని చిక్కేపల్లి గ్రామానికి చెందిన జలకంటి ఆంజనేయులు చేపలవేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఆంజనేయులుకు బీఆర్ఎస్ సభ్యత్వం ఉండడంతో ఇన్సూరెన్స్ కింద మంజూరైన రూ.2లక్షలు చెక్కును మృతుడి భార్య శాంతమ్మకు అందజేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ ఆపద సమయంలో ఆదుకుంటుందని అధైర్యపడొద్దని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలస్వామి, గ్రామపార్టీ అధ్యక్షుడు వెంకట్రాములు, ఖాదర్, బిచ్చాలు, ధర్మారెడ్డి, నర్సింహాస్వామి, రాములు పాల్గొన్నారు.

బీమాచెకు ్కనుఅం దజేస్తున్నఎం పీపీశ్రీధ ర్‌రెడ్డి

దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్, మే 28 : గురుకుల పాఠశాలలో ఇంటర్ ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు టీజీఎస్ డబ్ల్యూఆర్ఈఐ పెద్దమందడి ప్రిన్సిపాల్ రాజలక్ష్మి తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి జూనియర్ ఇంటర్‌లో మిగిలి పోయిన సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈనెల 31వ తేదీ వరకు గురుకుల సొసైటీ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని, ఎంపీసీ, బైపీసీ కోర్సుల్లో సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు రుసుముకు రూ.100 చెల్లించాలన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు కోసం https://www. tswreis. ac.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె చెప్పారు.

హెల్ప్‌లైన్ సేవలు వినియోగించుకోవాలి

వనపర్తి, మే 28 : జిల్లాలో జూన్ 9 వతేదీన నిర్వహించనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు పరీక్షా కేంద్రం విషయం, సందేహాలు నివృత్తి కోసం కలెక్టరేట్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. హెల్ప్‌లైన్ నెంబర్ 08545-233525 పరీక్ష ముందు రోజు 8వతేదీన ఉదయం 10 నుంచి సాయంత్రం 6గంటల వరకు, అలాగే 9వతేది రోజు ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. అభ్యర్థులకు పరీక్షా కేంద్రం వివరాలు, ఏదైనా సందేహాలు నివృత్తి కోసం హెల్ప్ లైన్ నెంబర్ సేవలు వినియోగించుకోవాలని తెలిపారు.

ప్రతి ఒక్కరికీ పరీక్షలు చేయాలి

గద్వాలటౌన్, మే 28 : ముప్పై ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ విధిగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శ్యామ్‌సుందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోని గంజిపేటలో మంగళవారం బీపీ, షుగర్, బ్రెస్ట్, సర్వైకల్ స్క్రీనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. సెంటర్‌ను ఆయన సందర్శించి పలు సూచనలు చేశారు. పరీక్షల్లో వ్యాధులు ఉన్నట్లు నిర్ధారణ జరిగితే మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. ప్రతి ఆశ కార్యకర్త ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం జ్యోతి, సూపర్‌వైజర్ అబ్రహం, ఆశలు పాల్గొన్నారు.

బదిలీలు, పదోన్నతుల చేపట్టాలి

వనపర్తి టౌన్, మే 28 : సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపకుల బదిలీలు, పదోన్నతులు తక్షణమే చేపట్టాలని గురుకుల సాంఘిక సంక్షేమ ఉద్యోగుల సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం గురుకుల కార్యదర్శి ఐఏఎస్ సీతాలక్ష్మీని సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి కార్యదర్శి సానుకూలంగా స్పందించారని సంఘం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు జోసఫ్, మహిళా విభాగ అధ్యక్షురాలు కవిత, ఉపాధ్యక్షులు అరుణ్‌కుమార్, మల్లయ్య, సంతోష్, సంయుక్త కార్యదర్శి చిన్నస్వామి ఉన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

పెబ్బేరు, మే 28 : శ్రీరంగాపురం మండలంలో పలు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం ఇన్‌చార్జి ఎంపీడీవో రవీందర్ పరిశీలించారు. కూలీలు కొలతల ప్రకారం పనిచేస్తే తగిన వేతనం లభిస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. పనులపై సిబ్బంది పర్యవేక్షణ నిత్యం ఉండాలని ఆదేశించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చిన్నంబావి, మే 28 : మండలంలోని కొప్పునూర్ గ్రామానికి చెందిన కేతేపాగ మియాసావు నాలుగు రోజుల కిందట మృతిచెందాడు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ వెంకట్రామమ్మ మంగళవారం మృతుడి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మృతుడి భార్య మద్దమ్మకు రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అదేవిధంగా రెండో వార్డు సభ్యుడు తగరం నర్సింహా 50కేజీల సన్న బియ్యాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో తిరుపతయ్య, శాలయ్య, తిరుపతయ్య, కురుమయ్య, నాగేంద్రం, శేషన్న ఉన్నారు.

తెలంగాణకు గొప్ప వరం సురవరం

గద్వాలటౌన్, మే 28 : సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణకు గొప్ప వరమని రెడ్డి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు వెంకటరాజారెడ్డి అభివర్ణించారు. జిల్లా కేంద్రంలోని రెడ్డి బాలికల వసతి గృహంలో మంగళవారం సురవరం ప్రతాపరెడ్డి జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాపరెడ్డి చిత్రపటానికి రెడ్డి సేవా సమితి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాజకీయ, సాంఘిక చైతన్యవంతుడుగా, పండితుడుగా, కవిగా, సంపాదకుడిగా రాణించిన ఏకైక వ్యక్తి సురవరమని చెప్పారు. తెలంగాణ, తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి నడిగడ్డ వాసి కావడం మనకెంతో గర్వకారణమని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరూ నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో సమితి నాయకులు రంగారెడ్డి, నరేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, విద్యార్థినులు పాల్గొన్నారు.

తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి

వనపర్తి టౌన్, మే 28 : తెలంగాణ వైతాళికుడు, సాహితీ కిరీటం, తెలంగాణ సాహితీ గొంతుక సురవరం ప్రతాపరెడ్డి అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు నారాయణరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం ఎదుట చిన్నారెడ్డి ఆధ్వర్యంలో, రెడ్డి సేవా సమితి కార్యాలయంలో, ఉద్యోగ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా సురవరం ప్రతాపరెడ్డి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటం, విగ్రహానికి పూలమాలలు వేసి మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు నారాయణరెడ్డి, మేఘారెడ్డి, మధుసూ దన్‌రెడ్డి, అయ్యపురెడ్డి, సురేందర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, ఉద్యోగ, ప్రజా సంఘాల నాయకులు రాజారాంప్రకాశ్, గిరిరాజాచారి, నాయకంటి నర్సింహశర్మ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మహేశ్, పాకనాటి కృష్ణ, కౌన్సిలర్ సత్యంసాగర్, కాంగ్రెస్ నాయకులు చీర్ల జనార్దన్, వెంకటేశ్, యూనుస్, మన్నెంకొండ ఉన్నారు.

తెలంగాణకు దొరికిన వరం సురవరం

ఉండవెల్లి, మే 28: సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణకు తన రచనల ద్వారా వరంగా నిలించారని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. సురవరం ప్రతాప్‌రెడ్డి స్వగ్రామం మండలంలోని ఇటిక్యాలపాడులో సురవరం జయంతిని మాజీ సర్పంచ్ లోకేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురవరం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తులు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తరణంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సురవరం జయంతి వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సురవరం ప్రతాప్‌రెడ్డి కుటుంబ సభ్యులు పరిమలమ్మ, ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తిలో నివాళులర్పిస్తున్న రెడ్డి సేవా సమితి

ఇటిక్యాలపాడులో నివాళులర్పిస్తున్నకు టుంబీకులు,గ్రామస్తులు

విత్తన కొనుగోళ్లపై రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

ఆత్మకూరు, మే 28 : రైతులు విత్తన కొనుగోళ్లలో తగిన జాగ్రత్తలు తీసుకొని అధిక దిగుబడి సాధించాలని వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. మండలంలోని పిన్నెంచెర్ల, గుంటిపల్లి, రేచింతల గ్రామాల్లో మంగళవారం పర్యటించిన వ్యవసాయ అధికారుల బృందం రైతులతో సమావేశమై విత్తన కొనుగోళ్లపై వివరించారు. కార్యక్రమంలో ఏడీఏ దామోదర్, ఎంఏవో వినయ్‌కుమార్, ఏఈవోలు మహేశ్వరి, శివకుమార్, సింధుజ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మల్దకల్ మండలంలో అవగాహన

మల్దకల్, మే 28 : మండలంలోని విఠలాపురం, చర్లగార్లపాడు గ్రామాల్లోని రైతు వేదిక భవనంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వానకాలంలో విత్తన కొనుగోలుపై మంగళవారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏవో రాజశేఖర్ హాజరై మాట్లాడారు. రైతులు విత్తనాలను లైసెన్స్ ఉన్న డీలర్ల దగ్గర కొనుగోలు చేయాలని సూచించారు. ఏవైన సమస్యలు ఉంటే వ్యవసాయశాఖ అధికారులతో సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు భాస్కర్, సుజాత, రైతులు పాల్గొన్నారు.

రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

పెబ్బేరు, మే 28: రైతులు విత్తనాలు కొనుగోలు చేసే ముందు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పెబ్బేరు ఏవో చంద్రమౌళి తెలిపారు. ఆయన మంగళవారం పలు గ్రామాల్లో పర్యటించి ఈ విషయమై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో లూజ్ విత్తనాలు కొనవద్దని సూచించారు.

నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలి

గోపాల్‌పేట, మే 28 : పంటల్లో అధిక దిగుబడులు పొందాలంటే రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలని ఏవో అనిల్‌కుమార్ అన్నారు. రేవల్లి మండలంలోని కేశంపేటలో విత్తనాల కొనుగోళ్లలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంగళవారం రైతులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలన్నారు. అదే విధంగా జీనుగ సాగు-లాభాలు వంటి పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా గోపాల్‌పేట, రేవల్లి మండలంలో ఏఈవోలు అర్చన, ఫిరోజ్, నాగరాజు, పవన్ కల్యాణ్, వెంకటేశ్, లోకేశ్వరి, పవన్ కుమార్‌రైతులకు విత్తనాల ఎంపికపై అవగాహన కల్పించారు.

అందుబాటులో వరి, జీనుగ విత్తనాలు

మల్దకల్, మే 28 : మండలంలో వరి, జీనుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వీటిని 60శాతం సబ్సిడీపై రైతులకు అందజేస్తామని ఏవో రాజశేఖర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. వరి ఆర్ఎన్ఆర్ 15048 రకం 25 కేజీ బస్తా ధర సబ్సిడీ పోనూ రూ.1,094లు చెల్లించాలన్నారు. అలాగే జీనుగ విత్తనాలు 30 కేజీ బస్తా ధర సబ్సిడీ పోనూ రూ.1,674లు చెల్లించాలని సూచించారు. మండలకేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో విక్రయిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన రైతులు వ్యవసాయ పాసుబుక్కులు జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని ఆయా గ్రామాలకు చెందిన ఏఈవోలను సంప్రదించాలని సూచించారు.

ఆత్మకూర్:అవ గాహనకల్పి స్తున్నవ్యవ సాయఅధి కారులు

విఠలాపురంలోఅవ గాహనకల్పి స్తున్న ఏవో రాజశేఖర్